


## ఎన్నికలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలి




ఆదివారం 30 నవంబర్ 2025 | పేజీలు : 10




# దీక్షా స్ఫూర్తి.. సంకల్ప దీప్తి!



## కేసీఆర్ మళ్లి వస్తేనే తెలంగాణ సుభిక్షం



- 33 పార్టీలను ఏకం చేసిన మహోత్ముడు
- కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో
- 14 ఏళ్ల నిరంతర పోరాటం
- మగ ల పుట్టింది పుబ్బల పోతదన్న పార్టీలు
- దీక్షా దివస్ తెలంగాణ మలివిడత ఉద్యమంలో చారిత్రక ఘట్టం.
- తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన త్యాగం, కృషి ఏనాడూ మరువలేనిది.
- అరవై ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష సాకారానికి ఆ దీక్ష బలమైన ఆయుధంగా నిలిచింది
- అసువులు భాసిన అమరులకు నివాళులు
- మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి

2లో

# ఎన్నికలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**

**స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి**

**..... జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి**

**ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలి**

**..... జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్**

**సంగారెడ్డి, నవంబర్ 29 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ఎన్నికలు ముగిసే వరకు అందరూ అప్రమత్తంగా పనిచేయాలని ,ఆయా బృందాలు అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ,వ్యయ పరిశీలకులతో కలిసి ఎఫ్ ఎస్ టి, వివి ఎస్ టి, వి ఎస్ టి ,ఎస్ ఎస్ టి, ఏఈఓల తో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో స్వేచ్ఛాయుతవాతావరణంలో పారదర్శకంగా పంచాయితీ ఎన్నికలు జరిగేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. ఆయా బృందాలు, అధికారులందరూ తమ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని సూచించారు. జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ మాట్లాడుతూ వ్యయ నియంత్రణలో ఏఈఓ ల పాత్ర కీలకమైనదని అన్నారు. ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలని, ఎన్నికలను ప్రభావితం చేసే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎఫ్ ఎస్ టి, వివి ఎస్ టి, వి ఎస్ టి ,ఎస్ ఎస్టి.బృందాలు ఏఈఓస్ నిర్వర్తించాల్సిన బాధ్యతలు ,విధులను వివరించారు.ఎన్నికల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో జానకి రెడ్డి, డిపిఓ సాయిబాబా,డి ఆర్ డి ఓ జ్యోతి, డీసీ ఓ, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన సాధారణ పరిశీలకులు... కార్తీక్ రెడ్డి**

**సంగారెడ్డి, నవంబర్ 29, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా పంచాయితీ ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం జిల్లా పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి, జడ్పీ సి ఈ ఓ జానకి రెడ్డి, హౌసింగ్ పీడీ చలపతిరావుతో కలిసి కాశీపూర్,కంది రైతు వేదికలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను, నామినేషన్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.... గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రాలను సమర్పించడం లాంటి విషయా లను అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఆయా గ్రామ పంచాయతీల కు సంబంధించి వచ్చిన నామినేషన్ల దరఖాస్తు వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీ ఓ. తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ మళ్లి వస్తేనే తెలంగాణ సుభిక్షం



**మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 29:** తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే విధంగా 14 ఏళ్లు నిరంతరం పోరాటం చేసి చావు నోట్లోకి వెళ్లి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు కేసీఆర్ చరిత్ర పుటల్లో నిలిచిపోతారని మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి కొనియాడారు. దీక్ష దివాస్ కార్యక్రమం శనివారం మెదక్ జిల్లా పార్టీ కార్యాలయంలో పద్మ దేవేందర్ రెడ్డి




ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మదేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ సిహెచ్.హనుమంత్ రెడ్డి,జిల్లా నాయకులతో కలిసి జిల్లా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అమరుల స్థూపానికి నివాళులు అర్పించారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఉద్యమం నాటి ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించి నాయకులు కార్యకర్తలతో తిలకించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన దశ దిశను మార్చిన అపురూప గట్టమే దీక్ష దివస్ అని మెదక్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ మలివిడత ఉద్యమ చరిత్రలో దీక్షా దివస్ ఒక మహత్తర ఘట్టంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో కేసీఆర్ చేసిన త్యాగం, కృషి ఏనాడూ మరువలేనిది. 'కేసీఆర్ సచ్చుడో%% తెలంగాణ వచ్చుడో' అన్న ధృఢ సంకల్పంతో ఆయన చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ప్రజా ఉద్యమానికి నూతన దిశను చూపింది" అని గుర్తుచేశారు.అరవై ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష సాకారానికి ఆ దీక్ష బలమైన ఆయుధంగా నిలిచిందని అన్నారు. కేసీఆర్ సారథ్యంలో సబ్బండ వర్గాలన్నీ ఏకమై ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి అండగా నిలిచాయని గుర్తు చేశారు. సబ్బండ వర్గాలను ఒకతాటిపైకి తీసుకువచ్చి, ఉద్యమానికి మలుపుతిప్పిన రోజు నవంబర్ 29 ఎప్పటికీ చారిత్రాత్మకంగా నిలుస్తుంది. ఈ దినం భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా అందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు..తెలంగాణ నలు దిక్కులను ఏకం చేసింది దీక్షాబి దివాస్ అని కొనియాడారు. 11 రోజుల కఠోర దీక్షకు దక్కిన ఫలితమే తెలంగాణ రాష్ట్రమని పేర్కొన్నారు.2009 నవంబర్ 29 చరిత్ర మలుపు తిప్పిన రోజు.. చారిత్రాత్మక రోజు అని అన్నారు. నవంబర్ 29 కేసీఆర్ దీక్ష ఫలితం, అమరుల త్యాగ ఫలితం తెలంగాణ రాష్ట్రం అని పేర్కొన్నారు. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 లేదు.. డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 లేదని అన్నారు.జూన్ 2 లేకపోతే తెలంగాణ ఎక్కడిది రేవంత్ రెడ్డికి సీఎం పదవి ఎక్కడిది అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు రామాగౌడ్,రమణ గౌడ్ మాజీ జిల్లా ఎంపీటీసీ ల పోరం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, మాజీ ఎంపీపీ పుట్టి విజయ లక్ష్మి,అకిరెడ్డి కృష్ణ రెడ్డి, మాజీ జిల్లా కో అప్షన్ మెంబర్ మన్సూర్,హన్మంత్ రెడ్డి, లింగారెడ్డి,మాజీ జెడ్పిటిసి లు,ఎంపీపీలు, మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ సర్పంచ్ లు ఉద్యమకారులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సవ్యాంగులకు దీటుగా దివ్యాంగుల ప్రతిభ

**సంగారెడ్డి, నవంబర్ 29 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** దివ్యాంగులు సవ్యాంగులకు దీటుగా అన్ని రంగాలలో తమ ప్రతిభ ను చాటుతున్నారని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. అంతర్జాతీ య దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో మహిళా, శిశు, వికలాంగుల, మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య క్రీడా పోటీలను ప్రారంభించి పాల్గొన్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,దివ్యాంగులు సవ్యాంగులకు ఏమాత్రం తీసిపోకుండా అన్ని రంగాలలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్నారని అన్నారు. వికలాంగత విజయానికి అడ్డు కాదని, పట్టుదల ఆత్మవిశ్వాసంతో అనుకున్నది సాధించాలని ఉద్బోధించారు. ప్రభుత్వం అందరి కోసం సమాన అవకాశాలు, సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. క్రీడలు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు వారిలోని ప్రతిభను వెలుగులోకి తెస్తాయని అన్నారు. వివిధ క్రీడా విభాగాల్లో జిల్లా వ్యాప్తంగా వచ్చిన దివ్యాంగులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వీరికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రన్నింగ్, షాట్‌పుట్, వీల్‌చెయిర్ రేస్, ఇండోర్ గేమ్స్ తదితర విభాగాల్లో పోటీలు జరిగాయి.పోటీలను కలెక్టర్ ప్రత్యేకంగా దగ్గరుండి క్రీడాకారులను ప్రోత్సహించారు. విజేతలకు బహుమతులు అందజేసారు. డి డబ్ల్యు ఓ లలిత కుమారి, యువజన సంక్షేమ శాఖ అధికారి ఖాసిం బే గ్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. వసంత్ రావు,అధికారులు, కోచ్‌లు, వాలంటీర్లు,దివ్యాంగులు,జిల్లా దివ్యాంగుల అసోసియేషన్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.




# ముగిసిన మొదటి విడత పంచాయతీ నామినేషన్లు.

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

కొండాపూర్ మండల పంచాయతీ ఎన్నికలు మొదటి దశకు సంబంధించి నామినేషన్ల గడువు శనివారం సాయంత్రం ముగిసింది. మొదటి విడతలో గ్రామపంచాయతీలు, వార్డుల్లో నామినేషన్లు స్వీకరించారు. ఆదివారం నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలు వెల్లడించనున్నారు. సోమవారం అప్పీళ్ల స్వీకరణ, డిసెంబరు 2న అప్పీళ్ల పరిష్కారం ఉంటుంది.

# ప్రజలకు సేవ చేస్తే భగవంతుని ధ్యానించినట్లే

## డాక్టర్ డి ఓం ప్రకాష్ అయ్యప్ప సేవ సమితి ఘనంగా సన్మానం



**నారాయణఖేడ్ నవంబర్ 29 (ప్రజా జ్యోతి)**

నారాయణఖేడ్ పట్టణం శ్రీరామ మందిరం అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ డి ఓం ప్రకాష్ కి అయ్యప్ప స్వాములు శనివారం కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఓం ప్రకాష్ మాట్లాడుతూ... ప్రజలకు సేవ చేస్తే భగవంతుని ధ్యానించినట్లేనని తెలిపారు. ప్రజాసేవలో ఉన్న ఆనందం దేంట్లో ఉండదన్నారు. అనంతరం గురుస్వామి శివానంద్ గురుస్వామి మాట్లాడుతూ ఓం ప్రకాష్ స్వామి అంటేనే ఎల్లప్పుడు సేవలలో ముందుండే స్వామి అని, అనునిత్యం ప్రజల కోసం ఆలోచించే మంచి వ్యక్తిత్వం గల స్వామి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి శివానంద్ గురుస్వామి, సునీల్ గురు స్వామి, మల్లు పటేల్ గురుస్వామి, పాండు గురు స్వామి, అర్థం రమేష్ గురుస్వామి, మోహన్ లాల్ గురు స్వామి, ప్రశాంత్ లాల్ గురు స్వామి, దత్తు గురుస్వామి, చెన్ను పటేల్ స్వామి,రవి స్వామి, నగేష్ స్వామి,ప్రకాష్ ఆచార్య స్వామి, సురేష్ స్వామి, మదన్ స్వామి, నవీన్ స్వామి మరియు శ్రీరామ మందరా అయ్యప్ప సేవ సమితి స్వాములు అందరూ స్వాములు పాల్గొన్నారు.

# అధైర్యపడకండి ఆపదలో ముందుంటా - కాంగ్రెస్, బిజెపి రెండు ఒకటే

## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 29**

అధైర్య పడకండి ఆపదలో ముందుంటా అని బిఆర్ఎస్ కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు శనివారం రోజున మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహా ఫంక్షన్ హాల్లో జరిగిన టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అధైర్య పడకండి ఆపదలో ముందు ఉంటానని టిఆర్ఎస్ కార్యకర్తలకు కొండంత భరోసా ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ రెండు ఒకటేనని ఎవ్వరికీ భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు జరుగనున్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కార్యకర్తలు నిరంతరం కష్టపడి 90 శాతం గ్రామపంచాయతీలను కైవసం చేసుకోవాలని తెలిపారు కాంగ్రెస్ చేస్తున్న మోసపూరిత వాగ్దానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు ఆరు గారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అదే విధంగా మహిళలకు 2500 రూపాయలు ఇస్తానని చెప్పి మోసం చేశారని తెలిపారు కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిన 6 గ్యారంటీలలో 13 హామీలు ఉన్నాయని తెలిపారు ఇచ్చిన వాగ్దానాలను సంపూర్ణంగా నెరవేర్చలేదన్నారు రైతు బంధు బోనస్ పేరుతో రైతులను మోసం చేసిన విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలను ఉద్దేశించి తెలిపారు కౌడిపల్లి సబ్ స్టేషన్ లో 50 కె.వి తేవడానికి టిఆర్ఎస్ కార్యకర్తల కృషి ఫలితంగాన మూడు రోజుల్లోనే ట్రాన్స్ఫార్మర్ బిగించడం జరిగిందన్నారు మండలంలో మంజూరైన బీటీ రోడ్ల గూర్చి తెలిపారు కష్టపడిన కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ గుర్తింపు ఇస్తుందని పార్టీకి వెన్నుపోటు పొడిచే వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని మీ వెన్నంటే ఉంటానని సమస్యలేవి ఉన్న తన దృష్టికి తేవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు కష్టపడి పని చేస్తే ఎక్కువ ఫలితాలు సాధించడం జరుగుతుందని పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపాలని తెలిపారు సర్పంచిగా గెలిచే నాయకుడిని ఎంపిక చేయాలని మండల ముఖ్య నాయకులకు సూచనలు ఇచ్చారు గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్ మాట్లాడారు ఈ కార్యక్రమంలో సంతోష్ రెడ్డి మాజీ మండల పరిషత్ ఎంపీపీ రాజు వైస్ ఎంపీపీ నవీన్ ప్రముఖ నాయకులు రాజు పోల నవీన్ దుర్గారెడ్డి పాషా సందీప్ అల్మాయిపేట ఎల్లం సలీం బెస్తా అనిల్ అమర్ సింగ్ ప్రముఖ నాయకులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# తోగర్పల్లిలో వీధి కుక్కల బీభత్సం

## కుక్కల దాడిలో 10 మేకలు మృత్యువాత.

## సంబంధిత అధికారులు ఇకనైనా కుక్కల భారీ నుండి కాపాడాలి.

## బాధితుడు సూర్యాపేట దయానంద్.





**కొండాపూర్ ప్రజా జ్యోతి**

మేకలపై కుక్కల దాడిలో 10 మేకలు మృతి చెందాయి ఈ సంఘటన మండల పరిధిలోని తోగర్ పల్లి గ్రామంలో జరిగింది. బాధితుడు సూర్యాపేట దయానందం, తాను జీవనోపాధికై మేకలు మేపుతాడు తన చేను దగ్గర తాను ఉండడానికి ఏర్పాటు చేసుకున్న నివాస ఆవరణలో మేకలు కట్టేశాడు వాటిపై కుక్కలు స్వైరా విహారంతో ఒకేసారి నాలుగు కుక్కలు విజృంభించి మేకలపై దాడి చేయడంతో10 మేకలు అక్కడికక్కడే మృత్యువాతకు గురయ్యాయి. గ్రామంలో కుక్కల బెడద పేరిగి మనుషులపై కూడా రోడ్డు పైన బైక్ పైన వెళ్లే వారికి కూడ ఇబ్బంది పెడుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. అధికారులు స్పందించి కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని. బాధిత కుటుంబానికి ఆదుకోవాలని బాధితుడు కోరాడు.



## శ్రీరామ మందిర ప్రాంగణంలో అయ్యప్ప పడిపూజ..డాక్టర్ డి ఓం ప్రకాష్ కీ ఘనంగా సన్మానించిన స్వాములు

కల్హే ర్.29. నవంబర్ ప్రజా జ్యోతి నారాయణఖేడ్ పట్టణం లోని శ్రీరామ మందిరం ప్రాంగణంలో నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో. అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఇటీవల కాలం లో గౌరవ డాక్టరేట్ పొందిన డి ఓం ప్రకాష్ కి అయ్యప్ప స్వాములు అందరూ కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో గురుస్వామి శివానంద్ గురుస్వామి మాట్లాడుతూ ఓం ప్రకాష్ స్వామి అంటేనే ఎల్లప్పుడు ప్రజాసేవలో ప్రజల కొరకు ముందుండి తా ను నిర్వహించి ఇతరులకు చెప్పే ప్రతిపాదన మహనీయుడు ప్రజా సేవకుడు మానవసే యే మాధవసేవ అనే నానుడికి మొదటి మెట్టు. డి ఓం ప్రకాష్. సేవలలో ముందుండే స్వామి అనునిత్యం ప్రజల కోసం ఆలోచించే మంచి వ్యక్తిత్వం గల స్వామి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో గురుస్వామి శివానంద్ గురుస్వామి, సునీల్ గురు స్వామి, అర్థం రమేష్ గురుస్వామి, మోహన్ లాల్ గురు స్వామి, ప్రశాంత్ లాల్ గురు స్వామి, దత్తు గురుస్వామి, చెన్ను పటేల్, శ్రీరామ మందరా అయ్యప్ప సేవ సమితి స్వాములు అందరూ స్వాములు పాల్గొన్నారు

## అన్ష్ ఫౌండేషన్ సహకారంతో పుస్తకార్ గ్రంథాలయం ఏర్పాటు. ప్రధాన ఉపాధ్యాయుడు. మన్మథ కిషోర్.




కల్హే ర్. 29. నవంబర్ ప్రజా జ్యోతి.. సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అన్ష్ ఫౌండేషన్ పుస్తకార్ ఆధ్వర్యంలో 50 వేల విలువగల 450 పుస్తకాలతో గ్రంథాలయంను శనివారం ప్రారంభం చేశారు.. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మన్మథ కిషోర్ మాట్లాడుతూ విద్యార్థుల మేధస్సును పెంపొందించడానికి గ్రంథాలయంలోని పుస్తకాలు చాలా ఉపయోగపడ తాయన్నారు. విజ్ఞానాన్ని వినోదాన్ని సృజనాత్మకను పెంపొందించడానికి పుస్తకాలలో ఉన్న అంశాలను విద్యార్థులు క్షుణ్ణంగా చదివి ఉన్నత స్థితికి రావాలన్నారు.. మా పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ఆచార్య సహకారంతో అన్ష్ ఫౌండేషన్ పుస్తకార్ గ్రంథాలయ వ్యవస్థాపకురాలు శోభా బన్సాలి, ప్రోగ్రామ్ డైరెక్టర్ శ్రుతి హెగ్డే మరియు రాజేశ్వర్ కి ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్, చంద్రశేఖర్ ఆచార్య, విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు..

# పంచాయతీ ఎన్నికలలో కమలం జెండా ఎగురాలి

### గ్రామపంచాయతీలకు వచ్చేది కేంద్ర ప్రభుత్వ నిధులే

### భాజాపా మండల అధ్యక్షులు హరీష్



కొల్చారం( ప్రజాజ్యోతి ) నవంబర్ 29: స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామ పంచాయతీ లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు పోటీ చేసి విజయం సాధిస్తామని భాజపా మండల శాఖ అధ్యక్షులు చిన్నగనాపూర్ పంతులు హరీష్ స్పష్టం చేశారు. శనివారం నాడు స్థానిక సంస్థల సర్పంచుల ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని చిన్న ఘనాపూర్ శివారులోని అంకుశం గెస్ట్ హౌస్ లో మండల అధ్యక్షుడు హరీష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి యొక్క ముఖ్య ఉద్దేశం గత పది సంవత్సరాలలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ లోని జరిగిన అభివృద్ధి గురించి వివరించడం జరిగింది గ్రామాలలో స్మశాన వాటికలు ,రైతువేదికలు, డంపుయార్డు , ఉపాధి హామీ పథకంలో ఏర్పడిన సిసి రోడ్లు, నిరుపేద రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి, రైతులకు యూరియా పైన సబ్సిడీ, స్వచ్ఛభారత్ కింద ట్రాక్టర్లు, మహిళలకు ఉజ్వల యోజన కింద గ్యాస్ సిలిండర్, గ్రామాలను కలుపుతూ జాతీయ రహదారులు, పల్లె ప్రకృతి వనాలు, గరీబ్ కళ్యాణ్ యోజన కింద ఉచిత రేషన్, జాతీయ ఉపాధి హామీ పథకం, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక కార్యక్రమాలు ఉన్నాయి అని తెలియడం జరిగింది, అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను విస్మరించి బీసీలను కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా 42 శాతానికి చట్టబద్ధత కల్పిస్తానని విస్మరించి కేవలం 17 శాతానికి మాత్రమే పరిమితం చేసిందని, తులం బంగారం, మహిళలకు 2500 ఇస్తానని మోసం చేసిందని, రైతు భరోసా కింద 15000 ఇస్తానని రైతులను మోసం చేసిందని, అన్నారు . శాసనసభ ఎన్నికలలో 420 హామీలను ఇచ్చి అన్ని వర్గాలను మోసం చేసిందని తెలియజేయడం జరిగింది. అలాగే భారతీయ జనతా పార్టీ నుంచి యువకులకు అవకాశం ఇచ్చి రాబోయే ఎన్నికల్లో కొల్చారం మండలంలో మేజర్ గ్రామపంచాయతీలను కైవసం చేసుకుంటుందని తెలియజేయడం జరిగింది అలాగే మండలంలోని ప్రజలు విజ్ఞతగా ఆలోచించి గ్రామాలను అభివృద్ధిపరిచే భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వగలరని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు గుండు నాని ,పల్లె రవికాంత్ ,చిటుకుల యాదగిరి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు, బీజేవైఎం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందోలులో మరో ప్రెస్ క్లబ్..

### -మెట్టు రమేష్ అధ్యక్షులుగా మగ్ధూం మోహియుద్దీన్ ప్రెస్ అసోసియేషన్ ఏర్పాటు



**అందోలు, నవంబర్29, (ప్రజాజ్యోతి)**
సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని విలేకరులు మగ్ధూం మోహియుద్దీన్ ప్రెస్ అసోసియేషన్ ను ఏర్పాటు చేసుకున్నారు. ఇందుకు సంబంధించి అసోసియేషన్ కమిటీని కూడా ఎన్నుకున్నారు. ప్రెస్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ కాపీని అందుకున్న సందర్భంగా శనివారం ప్రసిద్ధిగాంచిన వన దుర్గామాత ఆలయంలో రిజిస్ట్రేషన్ కు సంబంధించిన పత్రాలతో యూనియన్ విలేకరులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గ ప్రమణ స్వీకారంతోపాటు నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రమాణస్వీకారం, సన్మాన కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు చాపల సత్యం, నూతన అధ్యక్షులు మెట్టు రమేష్ మాట్లాడుతూ.. యూనియన్ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. విలేకరుల సమస్యల పరిష్కారం కోసం ఎంతటి ఉద్యమాలనైనా చేపడతామని వారు అన్నారు. ప్రభుత్వపరంగా అందే జర్నలిస్టుల సంక్షేమ ఫలాలను యూనియన్ సభ్యులందరికి అందే విధంగా తమ వంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టులపై,



గ్రామీణ ప్రాంత విలేకరులపై సమాజంలో జరుగుతున్న దాడులు గాని అక్రమ కేసులను కానీ సహించేది లేదని పేర్కొన్నారు. ఈ అంశాలపై తమ యూనియన్ పోరాటం చేస్తుందన్నారు. విలేకరులుగా ఒకవైపు ప్రజా సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తూ మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలను అందరికీ తెలిసే విధంగా వార్తలను ప్రచురించాలని సూచించారు. ప్రజలకు ఉపయోగ పడే విధంగా వార్తలు రాస్తూ గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే విధంగా వార్తలు ప్రచురించాలని సహచరులకు సూచించారు. త్వరలోనే జోగిపేట పట్టణంలో యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించబోతు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కమిటీ గౌరవాధ్యక్షులు చాపల సత్యం ముదిరాజ్, తో పాటు నూతన కమిటీ నూతన కమిటీ అధ్యక్షులు మెట్టు రమేష్, ఉపాధ్యక్షులు జెల్ల భాగయ్య, ప్రధాన కార్యదర్శి బేగారి దాసయ్య, సంయుక్త కార్యదర్శి మేకటి ప్రేమ్ కుమార్, కార్యదర్శి ప్రసాద్ గౌడ్, సహాయ కార్యదర్శి సుకుమార్, ప్రచార కార్యదర్శి మన్నే పోచయ్య, కోశాధికారి తమ్మలి సంగమేశ్వర్, మైనార్టీ సెల్ కార్యదర్శి షాహేద్ పాష, సలహాదారులు కూసంగి మహేష్, బుచ్చయ్య, కార్యవర్గ సభ్యులుగా మక్షుద్, ఖలీల్, నాగరాజు, దానంపల్లి సత్యం, ప్రభాకర్, మల్లేశం గౌడ్, రాజు, యాదగిరి, ప్రవీణ్ కుమార్, జయసింహ, సత్య కృష్ణ, తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.



## తూప్రాన్‌లో విద్యుత్ శాఖ ప్రజాబాట

## తూప్రాన్ విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్

**తూప్రాన్ ప్రజాజ్యోతి నవంబర్ 29**
రాష్ట్ర విద్యుత్ శాఖ పిలుపు మేరకు తుప్రాన్ మున్సిపల్ పరిధిలో శనివారం విద్యుత్ శాఖ అధికారులు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రాంతాల్లో పరిశుభ్రతపై దృష్టి సాధించిన అధికారులు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పెరిగిన ముళ్ల కంచెలను తొలగించారు. అలాగే చెత్తా చెదారం పూర్తిగా తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. విద్యుత్ ప్రమాదాలు నివారించేందుకు, ప్రజల్లో అవగాహన పెంచేందుకు భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఏఈ శ్రీనివాస్ తెలిపారు. పట్టణ ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సేవలు అందించేందుకు శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కరించడం 'ప్రజా బాట' లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈ తో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ష్ ఫౌండేషన్ సహకారంతో పుస్తకార్ గ్రంథాలయం ఏర్పాటు. ప్రధాన ఉపాధ్యాయుడు. మన్మధ కిషోర్.




**కల్హే ర్. 29. నవంబర్ ప్రజా జ్యోతి.. సంగారెడ్డి జిల్లాలోని** నారాయణఖేడ్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అన్ష్ ఫౌండేషన్ పుస్తకార్ ఆధ్వర్యంలో 50 వేల విలువగల 450 పుస్తకాలతో గ్రంథాలయంను శనివారం ప్రారంభం చేశారు.. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మన్మధ కిషోర్ మాట్లాడుతూ విద్యార్థుల మేధస్సును పెంపొందించడానికి గ్రంథాలయంలోని పుస్తకాలు చాలా ఉపయోగపడతాయన్నారు. విజ్ఞానాన్ని వినోదాన్ని సృజనాత్మకను పెంపొందించడానికి పుస్తకాలలో ఉన్న అంశాలను విద్యార్థులు క్షుణ్ణంగా చదివి ఉన్నత స్థితికి రావాలన్నారు.. మా పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ఆచార్య సహకారంతో అన్ష్ ఫౌండేషన్ పుస్తకార్ గ్రంథాలయ వ్యవస్థాపకురాలు శోభా బన్సాలి, ప్రోగ్రామ్ డైరెక్టర్ శ్రుతి హెడ్గే మరియు రాజేశ్వర్ కి ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్, చంద్రశేఖర్ ఆచార్య, విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు..

# కోనాపూర్ లో మూడు పార్టీల ముక్కున పోటీ,,,,,

### గతరామయంపేట్ తాలూకా రాజకీయాలకు అగ్రస్థానం,,,,,,

### మెదక్ రామాయంపేట నియోజకవర్గాలకు నాలుగుసార్లు ఎమ్మెల్యే స్థానం,,,,,

### మండల రాజకీయాలకు ప్రభావితం చేసే స్థానం,,,,,

**ప్రజా జ్యోతి రామాయంపేట నవంబర్ 29,,,,,**
రామాయంపేట మండల మెదక్ జిల్లా తెలంగాణ రాష్ట్ర రాజకీయాలకు శ్రీకారం చుట్టిన కోనాపూర్ సర్పంచ్ ఎన్నికల్లో కోలాహలంగా మారింది స్తబ్దతగా ఉన్న రాజకీయాలు మూడు పార్టీల అభ్యర్థు లు ఓట్లను ప్రభావితం చేసి ఉత్కంఠ రేకెత్తించేందుకు వాతావరణం నెలకొన్నది 102 గ్రామాలు ఉన్న తాలుకా గా ఉన్న రామాయంపేట నియోజకవర్గంగా బ్లాక్ ప్రజాపరిషత్తుగా కొనసాగింది రామాయంపేట నియోజకవర్గం స్వాతంత్రం తరువాత ఎన్నికల ఎమ్మెల్యేలు ఇతర ప్రాంతాలకు చెందినవారు కాగా ఎమర్జెన్సీ సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసిన సమయంలో రామాయంపేట నియోజకవర్గంలో కోనాపూర్ గ్రామానికి చెందిన కొండల్ రెడ్డి జనతా పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం రాష్ట్రంలోనే కాక దేశంలో కూడా చేర్చనీయంగా మారింది తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంలో పద్మ దేవేందర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక పాత్ర పోషించడం రాష్ట్రంలో ఆమెకు ఒక ప్రత్యేక స్థానం ఏర్పడడం ఆమె కోనాపూర్ కోడలు కావడం రామాయంపేట నియోజకవర్గం నుంచి రామాయంపేట టిఆర్ఎస్ ఎమ్మెల్యేగా టిడిపిఅభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు పై గెలుపొంది తెలంగాణ వాదాన్ని గట్టిగా వినిపించిన కోనాపూర్ గ్రామం నుంచి అని తెలుసుకోవాలి మళ్లీ రెండుసార్లు కోనాపూర్ గ్రామం నుండి




మెదక్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఎన్నుకోవడం జరిగింది రాజకీయ కంచుకోటగా ఎమ్మెల్యేలు అందించిన కోనాపూర్ సర్పంచ్ ఎన్నికలు కూడా సంచలనాలకు ప్రస్తుతం బిజెపి అభ్యర్థిగా వెంకట్రాం రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా వెంకటరెడ్డి మహిపాల్ రెడ్డి టిఆర్ఎస్ బరిలో మాజీ సర్పంచ్ దోమ కళ ఇమ్మానియేల్ ఆంజనేయులు బరిలో కొనసాగుతున్నారు నేడే నామినేషన్ మూడు తారీకు తర్వాత బరిలో నిలిచి అభ్యర్థులు మూడు పార్టీలు మాత్రం హోరా ఓరిగా కొనసాగడం కనిపిస్తుందని పరిశీలకులు అంటున్నారు

# గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై పరిశీలకుల సమీక్ష




### -జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ సిద్దతపై వివరించిన అడిషనల్ కలెక్టర్

**సంగారెడ్డి, నవంబర్ 29, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :-జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల పారదర్శక నిర్వహణకు ఆయా నోడల్ అధికారులు తమ తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు కార్తీక్ రెడ్డి, రాకేష్ లు అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో శనివారం నాడు గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణపై జిల్లా నోడల్ అధికారులతో సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి,మరియు వ్యయ పరిశీలకులు రాకేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన వివిధ ఏర్పాట్లను పరిశీలకులకు వివరించారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటితో ముగిసిందని, రేపటి నుండి రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుందని తెలిపారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ మేరకు జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నందున, అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా, నోడల్ అధికారులకు కేటాయించిన విధుల అమలు, ఏర్పాట్ల పురోగతి గురించి పరిశీలకులు ఆయా నోడల్ అధికారులతో వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఆయా నోడల్ అధికారులు తమ తమ బాధ్యతల పరిధిలో చేపట్టిన చర్యలను పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా పరిశీలకులు పలు సూచనలు చేసారు.

ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



## కల్వ్హార్ లో ఘనంగా దీక్షా దివస్

### సంగారెడ్డి జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ

కల్వ్హా ర్. 29. నవంబర్‌ట ప్రజా జ్యోతి.. సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రంలో కల్వ్హా ర్ లో దీక్షా దివస్ సందర్భంగా కల్వ్హా ర్ మండల పరిధిలో ని ఊరువాడ గ్రామాలలో దీక్ష దివస్ నిర్వహించారు.లోని ప్రభుత్వ అతిథి గృహం వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేశారు. తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన వారిని సన్మానించారు. డాక్టర్ అలీ. మాజీ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు నరసింహ రెడ్డి పండరి మోహన్ రెడ్డి, నర్సింలు, జలంధర్ రావు ప్రజా నాయకులుపాల్గొన్నారు.

# మన ఊరిని మార్చేది మన ఓటే

### పదవుల కోసం పరుగులు కాదు- ప్రజల కోసం పనులు చేసే నాయకుడే మన ఎంపిక కావాలి

### వ్యక్తిగత లాభం కాదు, ప్రజల మేలు చూసే నాయకులను ఎన్నుకుందాం

**వెల్దుర్తి ప్రజా జ్యోతి నవంబర్ 29**
గ్రామీణాభివృద్ధిలో సర్పంచ్ పాత్ర అత్యంత ముఖ్యమైనది. గ్రామ ప్రజల సమస్యలు గ్రహించి వాటికి పరిష్కారం చూపే నాయకుడిగా, గ్రామానికి దిశానిర్దేశం చేసే వ్యక్తిగా సర్పంచ్ నిలుస్తారు. అందుకే సర్పంచ్ అభ్యర్థిలో ఉన్నతమైన గుణాలు, సామర్థ్యం, సేవా భావం తప్పనిసరి. సర్పంచ్ అభ్యర్థికి ఉండవలసిన ముఖ్య లక్షణాలు–ప్రజల కోసం నిజమైన సేవా మనసు, లాభం, నష్టం అనుకోకుండా ఎప్పుడూ గ్రామ ప్రయోజనాల కోసం పనిచేయగలగడం,సామాన్య ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ముందుండి చేయూత ఇవ్వడం,కులం, పార్టీ, ధనిక%–%పేద అనే తేడా లేకుండా అందరికీ సమానంగా సేవ చేయడం, నిర్ణయాల్లో పారదర్శకత, న్యాయం పాటించడం,గ్రామ పెద్దలు, యువత, మహిళలతో కలిసి పని చేసే సామర్థ్యం,టీమ్‌ను నడిపించే శక్తి.
స్థానిక సంస్థల నాయకుడు ప్రజలకు అందుబాటులో ఉండాలి. పంచాయతీ భవనంలో, మున్సిపాలిటీలో, వార్డు




ప్రాంతంలో క్రమం తప్పకుండా ప్రజలను కలవాలి. ప్రజలు అభ్యర్థిని ఎంచుకునే టప్పుడు అతడుసమస్యలను పరిష్కరించే సత్తా ఉందా?,పరస్పర శ్రద్ధతో వినే స్వభావం ఉందా?,అభివృద్ధి పట్ల నిబద్ధత ఉందా?,అనే అంశాలను దృష్టిలో పెట్టుకోవాలి.స్థానిక సంస్థల ఎన్నికలో ప్రజల కోసం పనిచేసే నాయకులనే ఎంపిక చేద్దాం.మన ఊరిని మార్చేది మన ఓటే బాధ్యతగల నాయకులను ఎన్నుకుందాం. లోకల్ బాడీ ఎన్నికల్లో నిజాయితీతో సేవ చేసే నాయకులే మన ఎంపిక.ప్రజా సమస్యలు పరిష్కరించే సామర్థ్యం ఉన్నవారికె ఓట్లు వేయాలి.గ్రామం,పట్టణం అభివృద్ధికి కట్టుబడి పనిచేసే నాయకులకే అవకాశం ఇవ్వండి.వ్యక్తిగత లాభం కాదు, ప్రజల మేలు చూసే నాయకులను ఎన్నుకుందాం. "మాటలు కాదు%ಔ% కర్తవ్యంతో నిలిచే నాయకులే కాలానికి అవసరం"ప్రజల అంచనాలకు తగినట్టు పనిచేసే నాయకులే నిజమైన ప్రజానాయకులు.వాగ్దానాల రాజకీయాలకు ముగింపు. వాగ్దానం కాదు పనులు చేసే నాయకులు అవసరం."కోతుల, కుక్కల బెడద తీర్చని వారికి సర్పంచ్ ఎన్నికల్లో స్థానం లేదన్న గ్రామ ప్రజలు" గ్రామంలో పెరుగుతున్న కోతులు, కుక్కలు బెడద కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. రోజువారీ జీవన విధానాన్ని దెబ్బతీస్తున్న ఈ సమస్యను ఇప్పటి వరకు ఎవరూ పట్టించుకోలేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. పంటలను నాశనం చేస్తూ, గృహాల వరకు చేరి ఆస్తిని ధ్వంసం చేస్తున్న కోతుల ప్రవర్తనతో రైతులు, మహిళలు, వృద్ధులు తీవ్ర భయాందోళన లకు గురవుతున్నారు.కోతుల భయం వల్ల పిల్లలు కూడా బయట ఆడుకోలేని పరిస్థితి. ఈ సమస్య మొదటగా పరిష్కరించే అభ్యర్థి ఎవరైతే ఉన్నారో అతడికే మేం మద్దతు ఇస్తాం అని అన్నారు.
ఈ నేపథ్యంలో రాబోయే సర్పంచ్ ఎన్నికలపై గ్రామ ప్రజలు పటిష్టమైన హెచ్చరిక జారీ చేశారు. తమ సమస్యలను సీరియస్‌గా తీసుకొని పరిష్కార దిశగా చర్యలు తీసుకునే అభ్యర్థులకే ఓటు వేస్తామని స్పష్టం చేశారు.ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చి ఆశీర్వాదాలు తీసుకునే నాయకులు కాదు గ్రామ సమస్యల్ని నిజంగా అర్థం చేసుకొని తీర్చే నాయకుడినే మేము కోరుకుంటున్నాం. కోతుల బెడదను తగ్గించే హామీ ఇస్తేనే ఓటు. లేకపోతే ఎవరికి స్థానం లేదు అని గ్రామ ప్రజలు తేల్చిచెప్పారు.

# నేటి నుండే అందోలులో సర్పంచ్ ఎన్నికలకు నామినేషన్లు

**-నవంబర్ 30 నుండి డిసెంబర్ 02 వరకు అభ్యర్థుల నామినేషన్లకు గడువు**

**-వివిధ గ్రామాల అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించే స్థలాలను ప్రకటించిన ఎంపిడిఓ**

**అందోలు, నవంబర్29, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రెండవ సాధారణ ఎన్నికలకు ఇటీవల ఈసీ నోటిఫికేషన్ విడుదల చేయగా రెండవ విడతలో భాగంగా అందోలులో జరుగుతున్న పంచాయతీ ఎన్నికలకు నవంబర్ 30 నుండి నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో ప్రకటించారు. అందోలు మండల పరిధిలోని 25 గ్రామపంచాయతీలకు జరుగుతున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి అధికారులతో శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సమావేశం నిర్వహించారు. నవంబర్ 30 నుండి డిసెంబర్ 02 సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే నామినేషన్ల ప్రక్రియ సజావుగా కొన సాగేందుకు జోగిపేట సబ్ ఇన్స్పెక్టర్, పంచాయతీ కార్యదర్శులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి, గ్రామంచాయతీ ఎన్నికల నామినేషన్స్ ప్రక్రియలో పాటించాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. మండల పరిధిలోని 25 గ్రామపంచాయతీలలో 224 వార్డుల్లో ఉన్న మొత్తం 31,493 మంది ఓటర్లలో 16,271 మంది మహిళా ఓటర్లు, 15,222 మంది పురుష ఓటర్లు ఉన్నారని తెలిపారు. 25 గ్రామాలకు సర్పంచులుగా.. 224 వార్డులకు వార్డు మెంబర్లుగా పోటీపడే అభ్యర్థులు ఎన్నికల నియమావళిని అనుసరించి నామినేషన్ పత్రాలతో ఈ క్రింద తెలుపబడిన ప్రాంతాల్లో ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులు నిర్ణీత తేదీలోగా నామినేషన్లు సమర్పించాలని స్పష్టం చేశారు.

**వివిద గ్రామాల నామినేషన్లు స్వీకరించు ప్రాంతాలు**

రైతు వేదిక అక్సన్ పల్లిలో..
1.అక్సన్ పల్లి
2.బ్రాహ్మణపల్లి
3.తాడమనూర్
4.తాలెల్మ

**ప్రజా పరిషత్ కార్యాలయం అందోలులో..**



1.అన్నాసాగర్
2.పోసానిపెట్
3.అల్మాయ్ పేట్
4.సాయిబాన్ పేట్

**రైతు వేధిక డాకుర్ లో..**

1 డాకుర్
2.కొడేకల్
3.మాసాన్ పల్లి
4.నాదులాపూర్

**గ్రామపంచాయతీ కార్యాలయం నేరడిగుంటలో..**

1.నేరేడు గుంట
2.ఎర్రారం
3.కంసాన్ పల్లి
4.రామసాన్ పల్లి

**రైతు వేదిక సంగుపేటలో..**

1.పోతిరెడ్డిపల్లి
2.సంగుపేట్
3.కొండారెడ్డిపల్లి
4.కొండారెడ్డివల్లి తండా
5.చందంపేట్

**రైతు వేదిక చింతకుంట నందు..**

1.చింతకుంట
2.మన్సాన్ పల్లి
3.రోళ్లపహాడ్
4.కిచ్చన్న పల్లి

గ్రామాలకు పైన ఏర్పాట్కనబడిన ప్రాంతాల్లో సంబంధిత రిటర్నింగ్ అధికారులు నవంబర్ 30 నుండి డిసెంబర్ 2 వరకు ఉదయం 10:30 నుండి సాయంత్రం 05 గంటల వరకు అందుబాటులో ఉంటారని, పోటీలో ఉండే వివిధ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు గమనించాలన్నారు.